# పావురాయి

కథానిక

పాకాల సదానంద్ శారద

"అయ్యగోరు శాన మంచోరు.." అనుకున్నాడు మైసయ్య. శాంతమూర్తి గారు పావురాన్ని చేతిలోకి తీసుకొని నూకలు పెట్టడం చూసి-

శాంతమూర్తి ఆ మేడకు యజమాని

మైసయ్య ఆ మేడకు తల్లీ, తండ్రి.

ఎక్కడిదో ఒక పావురం పిల్ల దారి తప్పి ఆ మేడ ఆవరణలోకి వచ్చింది. అదే ఇప్పుడు శాంతమూర్తి చేతిలో ఉంది.

"ఓయ్య సద్ది...." అంటూవచ్చింది ఓ పది హేనేళ్ళ అందం.

రెప్పవేయకుండా ఆ అమ్మాయినేచూడ సాగాడుశాంతమూర్తి

"నా బిడ్డ బాంచెను-" అన్నాడు మైసయ్య.

"ఓరి నీ ఇల్లు బంగారంగాను-మరి ఇన్ని రోజుల్నుంచి కనుపడకపాయె నేందిరా.... ఇంత సక్కని సుక్క పుట్టినాదిరా నీ ఇంట్ల?" అన్నాడు శాంత మూర్తి అందాన్ని కళ్ళతో తాగేస్తూ—

సద్దితీసుకొని- "రత్తీ!.... అయ్య గోరికి దండం బెట్టు-" అని కూతురికి మెల్లగా చెప్పాడు మైసయ్య.

ఆ అందం రెండుచేతులు జోడించింది.

"అహ(హ(....హా(...ఇదిగో పిల్లా.... ఈః మేడ నీదనుకో-ఇయన్నీ మీ అయ్య చేతులున్నయే-నువెప్పుడంటె అప్పుడు రావచ్చు. అరే మైసిగా.. దీనికి ఒడి నిండా పూలుకోసియ్యిరా.... కొంటబోయి జెడనిండా పెట్టుకోయే...." అంటూ మీసం మీద చేయివేసుకున్నాడు శాంత మూర్తి.

"దర్మ పెబువులు" అనుకున్నాడు మైసయ్య.

మరో రోజు ఆ అమ్మాయికి పండ్లు కోసివ్వమన్నాడు శాంతమూర్తి.

ఒకరోజు-"దీనికి మంచిగుడ్డలు కొని య్యిరా..." అంటూ కొంతడబ్బు మైసయ్య చేతిలోకి విసిరాడు.

అయ్యగారి దయార్ద్ర హృదయాన్ని చూసి ఎంతో పొంగిపోయాడుమైసయ్య.

అలాంటిదొర దగ్గర పని చేయటం తన అదృష్టంగా భావించాడు.

మైసయ్యకుతెలిసిన వాళ్ళందరిచెవుల్లో శాంతమూర్తి దేవుడై కూర్చున్నాడు.

పావురం పెరిగి పెద్దదయింది.

సిల్కు దారాలు కప్పుకున్నట్లుగా దాని రెక్కలు నిగనిగలాడుతున్నాయి.

ఒకరోజు శాంతమూర్తి మైసయ్యను పిలిచి-"వంటవాడొస్తడు-ఆ పావురాన్ని వండికిచ్చేయిరా..." అని చెప్పాడు.

మైసయ్య నిర్ఘాంతపోయాడు.

"అనేంటి బాబూ. తమరు నూకలు బెట్టి చాదుకున్న పావురాన్ని కొయ్య మంటారా !" అన్నాడు ఆశ్చర్యంగా.

"ఓరేయ్ ఎర్రినాగన్నా..." అని నవ్వి "పావురం కూర ఎంత రుచో తెలుసా ?...దానికి నూకలు బెట్టిసాదింది ఎందుకురా ?.... కోసుకోడానికి కాక పోతే !" అన్నాడు శాంతమూర్తి.

మైసయ్య నోటమాట రాలేదు.

"ఆఁ...మరిచిన...ఇంగో ఈరూపా యలుకొంటబోయి రత్తిక పట్టగొలుసులు చేయించురా ... పోరి బొత్తిగ ఉత్త కాళ్ళతో ఉంటాంది." అని జేబులోంచి రెండు పచ్చనోట్లు తీశాడు శాంతమూర్తి

కాని, ఆ రూపాయలు శాంతమూర్తి చేతిలోనే ఉండిపోయాయి—

మైసయ్య తీసుకోలేదు.

"తీసుకోరా..." అన్నాడు శాంత మూర్తి.

"వొద్దు బాబూ...."అంటూ వెనక్కు అడుగులు వేశాడు మైసయ్య.

"ఓరేయ్ ఎర్రినాగన్నా... దానికి నూకలుబెట్టి సాదింది ఎందుకురా ?... కోసుకోడానికి కాకపోతే !" అన్నఅయ్య గారి మాటలు మైసయ్య చెవుల్లో మారు మ్రోగుతున్నాయి.

"పైసలు చేదారా....తీసుకొమ్మంటె వద్దంటావు ?" అని గద్దించాడు శాంత మూర్తి.

"వొద్దు....వొద్దు బాంచెన్...." అంటూ రెండు చేతులు జోడించి వెనక్కు అడుగులువేసి 'ముందుకు' వెళ్ళిపోయాడు మైసయ్య.

---

## ప్రకటన

ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం పత్రికగా 'అభ్యుదయ' హైదరాబాద్ నుండి వెలువడుతున్నది. రచయితలు, పాఠకులు, ప్రకటన కర్తలు ఏజెంట్లు, చందాదారులు మొదలయినవారు, యీ మార్పును గమనించ వలసినదిగా కోరుతున్నాం.

పైకం తప్ప తక్కిన వాటన్నింటికీ చిరునామా :

Yetukuri Prasad,
3-6-737/3,
Himayatnagar,
Hyderabad - 500 029

పైకం (చెక్కులు, డ్రాఫ్టులు, మనిఆర్డర్లు) వాటికి చిరునామా :

Y. Vijaya kumar
3-5-911/B1, Himayatnagar,
Hyderabad-500 029